రైతుల సమస్యలను పరిష్కరించాలి : సండ్ర

ఆర్డీవోతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి, డిసెంబర్10: మండలంలోని ఏరుగట్ల గ్రామ రైతుల సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, పెనుబల్లి మండల నాయకులు, రైతులతో కలిసి కల్లూరు ఆర్డీవో రాజేంద్రగౌడ్‌ను కలిసి కోరారు. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబెట్టుకున్న వరి ధాన్యాన్ని 40 రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని, ధాన్యం కొనుగోలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్డీవో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కనగాల వెంకట్రావు, సుధాకర్‌బాబు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అనంతరం పెనుబల్లిలో పలు ప్రైవేటు కార్యక్రమాల్లో సండ్ర పాల్గొన్నారు. రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు.

మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 10: హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వారి ఛాంబర్‌లో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మంగళవారం కలిశారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయనకు తెలిపారు. కార్యక్రమంలో ఎంఐఎస్‌టీ కళాశాల చైర్మన్ చలసాని సాంబశివరావు, నాయకులు చల్లగుళ్ల నరసింహారావు పాల్గొన్నారు.

'తలసేమియా చిన్నారులకు అండగా ఉంటాం'

ఖమ్మం, డిసెంబర్ 10: తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు పోలీసు శాఖ అండగా ఉంటుందని ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి అన్నారు. రక్తం కొరత రాని వ్వబోమని, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని తలసేమియా చిన్నారులకు మంగళవారం ఆయన ఉచితంగా మందులు పంపిణీ చేసి మాట్లాడారు. చిన్నారులు క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని సూచించారు. వైద్యులు, సంస్థ బాధ్యులు సూచనలు పాటించాలని కోరారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజేశ్ గార్గే జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చిన్నారుల కోసం రూ.50 వేల విలువగల ఐరన్ చిలేషన్ మిషన్‌ను నార్వేకి చెందిన శ్రీనివాస్‌రెడ్డి వితరణగా అందజేశారు. పోలీసులు అధికారులు, సంస్థ బాధ్యులు నరసయ్య, నారాయణమూర్తి, రవిచందర్, పావని, అనిత పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

మధిర, డిసెంబర్ 10: ఖమ్మం జిల్లా చింతకాని మండలం నర్సింహాపురం గ్రామంలో ఓ రైతు విద్యుదాఘాతానికి గురై మంగళవారం మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దొడ్డా శ్రీను (52) తన సోదరుడు దొడ్డా రమణయ్యతో కలిసి పొలాన్ని కౌలుకు తీసుకొని వరి సాగు చేశారు. పంటను హార్వెస్టర్‌తో నూర్పిడి చేయించి ఆ ధాన్యాన్ని మృతుడి సోదరుడు రమణయ్య ట్రాక్టర్‌తో గ్రామసమీపంలోని నన్నక రామారావు అనే రైతు పొలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కల్లంలో ఆరబోసేందుకు తీసుకొచ్చారు. ఆ కల్లంలో 11కేవీ విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ఉన్నాయి. రమణయ్య ఆ తీగలను గమనించకుండా ట్రాక్టర్ ట్రక్‌ను హైడ్రాలిక్ ద్వారా పైకి లేపాడు. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు ట్రాక్టర్ ట్రక్‌కు తగలడంతో విద్యుత్ సరఫరా అయింది. అదే సమయంలో ట్రక్‌ను పట్టుకుని ఉన్న మృతుడు దొడ్డా శ్రీను విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ట్రాక్టర్ నడుపుతున్న రమణయ్యకు ప్రమాదం నుంచి బయటపడటంతో పాటు, ట్రాక్టర్‌కు ఉన్న టైర్లు పేలిపోయాయి. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఘటన స్థలాన్ని ఎస్సై నాగుల్‌మీరా పరిశీలించి విచారణ చేపట్టారు.

తెలంగాణ తల్లి అంటే విగ్రహం కాదు..
ఉద్యమాల కేతనం

- ఆత్మగౌరవం కోసం అవసరమైతే మరో ఉద్యమం
- విగ్రహ రూపు మార్చిన నిరసనతో బీఆర్ఎస్ నేతలు
- జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు

ఖమ్మంలో మాట్లాడుతున్న పగడాల నాగరాజు

కారేపల్లి: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వైరా టౌన్: తల్లాడరింగ్ సెంటర్‌లో

తెలంగాణ తల్లి అంటే కేవలం విగ్రహం మాత్రమే కాదని, ఉద్యమాల కేతనమని, స్వాభిమాన సంకేతమని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు అవసరమైతే మరో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని తేల్చిచెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చిన ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. దానిని కాంగ్రెస్ తల్లి విగ్రహంగా రూపుదిద్దడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అన్ని మండలాల్లోనూ తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ధైర్యముంటే తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని కాకుండా తెలంగాణ ప్రజల తలరాతలు మార్చాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడాన్ని తెలంగాణ ప్రజలందరూ ఖండిస్తున్నారని అన్నారు. - నమస్తే నెట్‌వర్క్

యువతను ప్రోత్సహించేందుకే క్రీడాపోటీలు

ఎర్రుపాలెం: బహుమతులతో క్రీడాకారులు, అధికారులు, బోనకల్లు: విజేతలుగా నిలిచిన క్రీడాకారులు

కూసుమంచి, డిసెంబర్ 10: గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించే దిశగా క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామని తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. కూసుమంచిలో సీఎం కప్ క్రీడాపోటీలను మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారికి జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంఈవో రాయల వీరస్వామి, సీఆర్‌పీలు జాఫర్, వెంకటేశ్వర్లు, పీఈటీలు ముత్తయ్య, పులిపాటి రాజు, వీరభద్రం, కమలకుమార్, రూప, స్వాతి, హేమమాలిని, సుజాత, భారతి పాల్గొన్నారు.

మహిళా కబడ్డీ విజేత కేజీబీవీ..

కూసుమంచిలో జరుగుతున్న మహిళ విభాగం కబడ్డీ పోటీల్లో కూసుమంచి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థినిలు విజేతలుగా నిలిచారు.

కొణిజర్లలో క్రీడాపోటీలు ప్రారంభం

కొణిజర్ల, డిసెంబర్ 10: మండలంలోని తనికెళ్ల పులిపాటి ప్రసాద్ కళాశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను మంగళవారం తహసీల్దార్ తఫసుల్‌హుస్సేన్, ఎంపీడీవో రోజారాణి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో అబ్రహం, పీడీలు రంజాన్, మక్కా వెంకటేశ్వర్లు, శ్రీను, నర్సింహారావు, రవి, క్రీడాకారులు పాల్గొన్నారు.

బోనకల్లులో..

బోనకల్లు, డిసెంబర్10: మండలంలోని రావినూతల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండలస్థాయి సీఎం కప్ క్రీడాపోటీలను తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ మంగళవారం ప్రారంభించారు. కబడ్డీలో రావినూతల, ఖోఖోలో ముష్టికుంట్ల, వాలీబాల్‌లో ఆళ్లపాడు పాఠశాలల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరిని జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలకు పంపించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. అనంతరం విద్యార్థులకు మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎస్సై మధుబాబు, ఎంఈవో దామాల పుల్లయ్య, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం, డిసెంబర్10: మండలస్థాయి సీఎం కప్ క్రీడాపోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మంగళవారం ఎంపీడీవో సురేందర్ బహుమతులు అందజేశారు. బాలికల విభాగం వాలీబాల్ ప్రథమ బహుమతి ఎర్రుపాలెం, ద్వితీయ మామునూరు, ఖోఖోలో ప్రథమ భీమవరం, ద్వితీయ ఎర్రుపాలెం, బాలుర విభాగం ఖోఖోలో ప్రథమ మీనవోలు, ద్వితీయ మామునూరు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పించేందుకు రూ.50 వేలు అందజేసిన ఎర్రమల పూర్ణచంద్రారెడ్డికి ఎంపీడీవో అభినందనించారు. కార్యక్రమంలో ఎంపీవో గంధం శ్రీలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్ఎం కృష్ణ మృతి పట్ల నామా సంతాపం

ఖమ్మం, డిసెంబర్ 10: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు ఎస్ఎం కృష్ణ మృతి పట్ల ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఈ మేరకు మంగళవారం ఒక సంతాప ప్రకటన విడుదల చేశారు. 15వ లోక్‌సభలో తాను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సమయంలో ఎస్ఎం కృష్ణ విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని, నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి ఆయనతో తాను అనేకమార్లు చర్చలు జరిపానని గుర్తుచేసుకున్నారు. వివిధ హోదాల్లో ఎస్ఎం కృష్ణ చేసిన సేవలు చిరస్మరణీయమైనవని అన్నారు.

మానవహక్కుల పరిరక్షణకు పాటుపడుదాం

మాట్లాడుతున్న జాతీయ చైర్‌పర్సన్ హైమావతి

ఖమ్మం రూరల్, డిసెంబర్ 10: మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఉందని మానవ హక్కుల జాతీయ చైర్‌పర్సన్ డాక్టర్ చలమల హైమావతి అన్నారు. మంగళవారం యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హూమన్ రైట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రం గాయత్రినగర్‌లో హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలోనే మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలపై అనేక ప్రాంతాల్లో హత్యలు, లైంగికదాడులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో జాతీయ లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్, పాలిశెట్టి పద్మావతి, తోటకూర అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

'గార్డెన్ కార్మికులకు వేతనాలివ్వాలి'

ఖమ్మం, డిసెంబర్ 10: కేఎంసీ గార్డెన్ సెక్షన్లలో పనిచేస్తున్న కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జీ.రామయ్య డిమాండ్ చేశారు. ఆరు నెలలుగా వేతనాలు అందక ఆ కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సదరు కార్మికులతో కలిసి కేఎంసీలో కమిషనర్ అభిషేక్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. సుమారు 45 మంది కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మామిళ్లగూడెం, డిసెంబర్ 10: సబ్ స్టేషన్ల మరమ్మతుల రీత్యా ఖమ్మం నగరంలో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎన్‌పీడీసీఎల్ ఖమ్మం మమతారోడ్ సర్కిల్ ఏఈ లక్ష్మణ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మం విజయ డెయిరీ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చెప్పారు.

నేడు సత్తుపల్లిలో..

సత్తుపల్లి, డిసెంబర్ 10: కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్‌శాఖ ఏఈ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బత్తులపల్లి, సాంబయ్యబంజర, కొర్లగూడెం, కొత్తనారాయణపురం, రామకృష్ణాపురం, లక్ష్మీపురం గ్రామాల్లో విద్యుత్ నిలిపివేస్తామన్నారు.

వరల్డ్ స్కాలర్స్ కప్‌లో 'సెడార్ వ్యాలీ' విజయం

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 10: ఢిల్లీ నోయిడాలో జరిగిన రౌండ్ వరల్డ్ స్కాలర్స్ కప్‌లో ఖమ్మంలోని సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు విజయం సాధించినట్లు సెక్రటరీ, కరస్పాండెంట్ పీ.రవిమారుత్ మంగళవారం తెలిపారు. ఐదు ఈవెంట్లలో మెడల్స్ గెలుచుకున్నట్లు చెప్పారు. 3 గోల్డ్, 4 సిల్వర్ సహా 16 మంది ఛాంపియన్ స్కాలర్స్‌లో మెడల్ గెలుచుకున్నట్లు వివరించారు. కాగా, విజేతలను డైరెక్టర్ ఆర్.పార్వతీరెడ్డి అభినందించారు.

ఐదు రోజులపాటు సెలవులో డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 10: డీఈవో సోమశేఖరశర్మ ఈ నెల 11 నుంచి 15 వరకు వ్యక్తిగత పనుల నిమిత్తం సెలవులో వెళ్లనున్నారు. డీఈవో కార్యాలయ సూపరిటెండెంట్ చావా శ్రీనివాసరావుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. డీఈవో ఐదు రోజుల సెలవుకు కలెక్టర్ అనుమతిచ్చారు.

'త్రివేణి'కి 'బ్రెయిన్ ఫీడ్ ఎక్స్‌లెన్స్' అవార్డు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 10: ఖమ్మంలోని త్రివేణి పాఠశాలకు జాతీయస్థాయిలో మోస్ట్ ఇన్‌స్పైరింగ్ స్కూల్స్ విభాగంలో బ్రెయిన్ ఫీడ్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవార్డు లభించింది. హైదరాబాద్ హెచ్ఐసీసీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కే.స్వప్న ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో డైరెక్టర్లు వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ.. విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నందుకు ఈ అవార్డు లభించడం గర్వకారణమని అన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ముస్తాఫా, అశోక్, చార్లెస్, సందీప్ పాల్గొన్నారు.

'మానవ హక్కుల ప్రాధాన్యాన్ని వివరించాలి'

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 10: ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కేవీ చంద్రశేఖర్‌రావు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాకీరుల్లా పాల్గొన్నారు.

'నర్సింగ్ అధ్యాపక పోస్టులకు దరఖాస్తు'

రఘునాథపాలెం, డిసెంబర్ 10: నర్సింగ్ అధ్యాపక పోస్టులకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా ప్రాంగణ అధికారి వేల్పుల విజేత మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పబ్లిక్ హెల్త్ నర్స్ పోస్టులకు బీఎస్సీ, ఎమ్మెస్సీ నర్సింగ్ చేసిన వారు అర్హులని అన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 13లోగా ఖమ్మం టేకులపల్లిలోని మహిళా ప్రాంగణంలో అందజేయాలన్నారు. ఈ నెల 16న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు 7660022512 నంబరును సంప్రదించాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

కారేపల్లి, డిసెంబర్ 10: స్థానిక పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి, ధూపదీప నైవేద్యానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కారేపల్లి గ్రామస్తులు మంగళవారం హైదరాబాద్‌లోని దేవాదాయశాఖ కార్యాలయంలో కమిషనర్ శ్రీధర్‌ను కలిసి వితిపత్రాన్ని అందజేశారు.

వైరాలో కల్యాణలక్ష్మి నకిలీ దరఖాస్తు గుర్తింపు

వైరా టౌన్, డిసెంబర్ 10: వైరాలో ఓ నకిలీ కల్యాణలక్ష్మి దరఖాస్తును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేశారు. స్థానికుల కథనం ప్రకారం.. ఇస్లావత్ రుక్మిణి అనే యువతి వైరా శాంతినగర్ ఎస్టీ కాలనీ వాసిగా పేర్కొంటూ, తనకు ఇటీవలే వివాహమైందని చెబుతూ కల్యాణలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకుంది. ఈ దరఖాస్తును రెవెన్యూ ఆమోదించారు. తదుపరి సిఫార్సు కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఆ దరఖాస్తును పంపారు. అక్కడ పనిచేస్తున్న శాంతినగర్ ఎస్టీ కాలనీకి చెందిన ఓ వ్యక్తి ఈ దరఖాస్తును పరిశీలించాడు. తాను కూడా అదే ప్రాంతం వాడినని, రుక్మిణి పేరుతో ఆ ప్రాంతంలో యువతి ఎవరూ లేరని గుర్తించాడు. ఇదే విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. వారు వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

హెచ్చరిక నోటీసు

నా క్లైయింట్లు గుడిపాటి కమలమ్మ మరియు ఇతరుల సూచనల మేరకు, సాధారణ ప్రజానీకానికి అవగాహన కొరకు తెలియజేయు హెచ్చరిక నోటీసు ఏమనగా, మద్దులపల్లి గ్రామము, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రం, సర్వే నెం. 159 & సర్వే నెం. 160లలోని మొత్తం ఎ.26-14 గుంటల భూమిని తెలంగాణా రాష్ట్ర ఇనామ్ చట్టం, 1955 మరియు షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగల చట్టంలోని నిబంధనలను ఉల్లంఘిస్తూ తూమాటి సంగయ్య మరియు మరో 40 మంది వ్యక్తులు పై భూములకు సంబంధించి ఏ విధమైన లావాదేవీలు జరుపకూడదని ఈ హెచ్చరిక నోటీసు ద్వారా తెలియపరుస్తున్నాము.

పైన తెలిన నా క్లైయింట్స్ గౌరవ తెలంగాణ హైకోర్టులో W.P.No. 27444 OF 2021, W.P.No. 26931 of 2023, W.P.No. 30925 of 2023, W.P.No. 20897 of 2024 AND W.P.No. 9633 of 2024 ద్వారా రిట్ పిటీషన్లు దాఖలు చేసినారు. అవి ప్రస్తుతం గౌరవ తెలంగాణ హైకోర్టులో పెండింగ్‌లో వున్నవి.

పైన పేర్కొన్న వ్యక్తులు పైన తెలిపిన భూములను మూడవ వ్యక్తులకు అమ్మకానికి & అమ్ముటకు ఒప్పంద పత్రాలు వ్రాసుకోనుటకు లేదా ఏ విధమైన లావాదేవీలు చేయడానికి హక్కులు లేదా అధికారాలు లేవు. పైన తెలిపిన వ్యక్తులు అక్రమ లేఅవుట్‌లు వేసి నిజాలను దాచి, అనుమతులు పొంది, మూడవ పార్టీ లేదా పార్టీల నుంచి డబ్బులు రాబట్టేందుకు ప్రయత్నాలు చేస్తూ భూములను విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని నా క్లైయింట్స్‌కు ఇటీవల తెలిసింది.

ఎవరైనా వ్యక్తి లేదా పైన పేర్కొన్న భూములపై ఏదైనా విక్రయ ఒప్పందాలు లేదా పరస్పర అంగీకార పత్రాలు (యం.ఓ.యు) వ్రాసుకుంటే, అటువంటి తప్పుడు ఒప్పందాలు ఎవరైనా చేసుకుంటే దానికి వారే బాధ్యులు దానికి మా క్లైయింట్స్‌కి ఎటువంటి సంభందం లేదు, ఒక వేళ అటువంటి చర్యలకు ఏవరైనా పాల్పడితే అట్టి వారిపై నా క్లైయింట్ భూములను ఆక్రమించకుండా సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయి.

జి.కిరణ్ కుమార్, అడ్వకేట్
H.No. 11-7-119, Plot No: B-18, HUDA Colony, Saroornagar, Hyderabad - 500035. Cell : 9866465672
Dt:05-12-2024

'ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం'

మామిళ్లగూడెం, డిసెంబర్ 10: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ డీడీ కస్తాల సత్యనారాయణ మంగళవారం ఓ ప్రకటనలో సూచించారు. ఐదు నుంచి ఎనిమిది తరగతుల విద్యార్థులు న్యూ స్కీమ్‌కు; 9, 10 తరగతుల విద్యార్థులు రాజీవ్ విద్యాదీవెనకు దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు. సంబంధిత పత్రాలతో http//telanganaepass.cgg.gov.in అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ప్రింట్ తీసిన కాపీలను సకాలంలో హెచ్ఎంలకు అందించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 9848674535, 9440581134, 991232149, 6302309725 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూ.లక్ష ఆర్థికసాయం

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 10: పీడీగా పనిచేస్తూ అకాల మరణం చెందిన శ్రీనివాస్ మాతృమూర్తి వెంకమ్మకు పీఆర్‌టీయూ సంక్షేమ నిధి నుంచి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో డీఈవో సోమశేఖరశర్మ, డీసీఈబీ నారాయణ, ఎంఈవో శైలజాలక్ష్మి, నాయకులు యలమద్ది వెంకటేశ్వర్లు, కట్టా శేఖర్‌రావు, ప్రసాద్, వీరయ్యచౌదరి, గుడిపూడి శ్రీనివాసరావు, చంద్రశేఖర్‌రావు, పాపారావు పాల్గొన్నారు.

పసుమర్తి చెరువును పరిశీలించిన ఆర్డీవో

గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులను పరిశీలిస్తున్న ఆర్డీవో

వేంసూరు, డిసెంబర్10: మండల కేంద్రంలోని పసుమర్తి చెరువు మీదుగా ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. పసుమర్తి చెరువు కింద 135 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రస్తుతం చెరువు మీదుగా గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. దీంతో తమ పంటలు సాగునీరు లేక ఎండిపోయే పరిస్థితి ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయకట్టు రైతుల ఫిర్యాదు మేరకు కల్లూరు ఆర్డీవో రాజేంద్రగౌడ్ చెరువు ఆయకట్టుతో పాటు, గ్రీన్‌ఫీల్డ్‌హైవే పనులను మంగళవారం పరిశీలించారు. ఎంతమేరకు చెరువు గ్రీన్‌ఫీల్డ్‌హైవే వాళ్లకు వెళ్తుందో తెలుసుకొని రైతులకు న్యా యం చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా పసుమర్తి చెరువు విస్తీర్ణం ఎంత, గ్రీన్‌ఫీల్డ్‌హైవేకు చెరువు భూమి ఎంత పోతుందో స్పష్టత ఇవ్వాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

వేంసూరు, డిసెంబర్ 10: పోడు భూములకు హక్కు పట్టాలు ఇవ్వాలని, ఎర్రగుంటపాడు రెవెన్యూలో ఉన్న పోడును సర్వే చేసి పేదలకు పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని పోడు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి అనంతరం ఆర్డీవో రాజేందర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఎర్రగుంటపాడులో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేదలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్.కే.రంజాన్‌బీ, ఎగిసి వెంకటేశ్వరరావు, తుమ్మల అంజమ్మ, పూతాడి వెంకటమ్మ, సరోజిని, రంగారావు, సీత, సుబ్బారావు, శ్రీను, సుజాత, సీతమ్మ, వెంకటేశ్వరరావు, దేవి, చెంచమ్మ, సత్యం పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రినేత్ర హాస్పిటల్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

CHANGE OF NAME

I, **AMGOTH DURGA** (OLD NAME) D/o. **Amgoth Mohan,** R/O. H.No.3-31/1, Bikku Thanda Village, Palvoncha Mandal, Bhadradri Kothagudem District, Telangana, Hereby changed my name as **ANGOTH DURGA** (NEW NAME) D/O.**ANGOTH MOHAN.** HENCE FORTH, I SHALL BE CALLED AS **ANGOTH DURGA** for all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఎస్సీ వర్గీకరణపై రేపు ఏకసభ్య కమిషన్ విచారణ'

మామిళ్లగూడెం, డిసెంబర్ 10: స